పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ

పత్రికా ప్రకటన తేది.04.01.2022.

# బ్లేడ్ బ్యాచ్ మరియు గంజాయి సేవించే వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన నగర పోలీస్ కమీషనర్.

*...శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు...*

ఈ రోజు ది 04.01.2022 న విజయవాడ నగరంలోని ఒన్‌టౌన్ మరియు టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండేటటువంటి బ్లేడ్ బ్యాచ్ మరియు గంజాయి సేవించే వ్యక్తులకు ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.యస్ గారు వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.

నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.యస్ గారు మాట్లాడుతూ... నేరప్రవృత్తిని మార్చుకుని మంచిమార్గంలో నడుచుకోవాలని, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ ప్రజా జీవనానికి భంగం కలిగించకూడదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గోనే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నేర ప్రవృత్తిని మార్చుకోని వారిని ఉపేక్షించకుండా నగర బహిష్కరణ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అంతేకాకుండా మంచిమార్గంలో నడుచుకునే వారికి వ్యాపారసంస్థలతో మాట్లాడి వారికి ఉపాధిని కల్పించడం జరుగుతుందని వివరించారు. వీరిపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని మరియు వీరి తల్లిదండ్రులను, వీరి యజమానులను పిలిపించి వారి ద్వారా వీరి నడవడికలను గమనిస్తూ ఉండాలని, వీరిపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు.

ఒన్‌టౌన్ మరియు టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంజాయి తాగడానికి అనుకూలమైనటువంటి ప్రదేశాలైన రైల్వేఅప్‌యార్డు, సి.వి.ఆర్.ఫ్లైవోవర్ దగ్గర ఉన్న ఆర్.పి.యఫ్ పోస్టు, రామరాజ్యనగర్ దగ్గరలోని రైల్వే బ్రిడ్జ్ క్రింద ఖాళీ ప్రదేశాలు మరియు జక్కంపూడి శివారున గల 60,40 ఫ్లాట్‌ల ప్రాంతాలను నగర పోలీస్ కమీషనర్ గారు పరిశీలించి ఆయా ప్రాంతాలలో వెలుతురు సరిగా లేనందున తదితర సమస్యలను పరిష్కరించడానికి రైల్వే అధికారులు మరియు ఇతర అధికారులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డి.సి.పి. శ్రీ కె.బాబూరావు, టాస్క్‌ఫోర్స్ ఏ.డి.సి.పి. శ్రీ కె.వి.శ్రీనివాసరావు, క్రైమ్ ఏ.డి.సి.పి. శ్రీ కె.శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఏ.డి.సి.పి. శ్రీ టి.సర్కార్ వెస్ట్ డివిజన్ ఏ.సి.పి శ్రీ డా॥ కె.హనుమంతరావు టాస్క్‌ఫోర్స్ ఏ.సి.పి.లు శ్రీ జి.వి.రమణమూర్తి, శ్రీ వి.యస్.యన్.వర్మ ఇన్‌స్పెక్టర్లు శ్రీ పి.వెంకటేశ్వర్లు శ్రీ డి.కె.యన్. మోహన్ రెడ్డి, శ్రీ జె.మురళికృష్ణ, శ్రీ కె.శ్రీధర్ కుమార్‌లు పాల్గొన్నారు.

--xx--